ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.05.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జార్ఖండ్‌లోని దుమ్కా ఎయిర్‌పోర్ట్ మైదానంలో ఈరోజు జరిగే లోక్ సభ 7వ విడత ఎన్నికల సభలో ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోదీ ప్రసంగించనున్నారు.
2. స్వార్థం లేకుండా చేసే ప్రజా సేవను అంతర్గత ఆధ్యాత్మిక సామాజిక భావనగా భావించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
3. ఛత్తీస్‌గఢ్‌లోని బెమెతర జిల్లాలోని పిర్దా గ్రామ సమీపంలోని స్పెషల్ బ్లాస్ట్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో ఈ నెల 25న పేలుడు సంభవించిన ఘటనలో ఎనిమిది మంది కన్పించకుండా పోయారు.
4. ఈరోజు ఫ్రాన్స్ లోని పారిస్‌లో జరిగే ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో భారత మేటి ఆటగాళ్ళు రోహన్ బోపన్న, యుకీ భాంబ్రీ ఆడతారు.

-------

## REV. PM - JHARKHAND (FOR MORNING)

జార్ఖండ్‌లోని దుమ్కా ఎయిర్‌పోర్ట్ మైదానంలో ఈరోజు జరిగే లోక్ సభ 7వ విడత ఎన్నికల సభలో ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోదీ ప్రసంగించనున్నారు. దుమ్కా పార్లమెంటరీ స్థానం నుంచి పోటీ చేస్తున్న జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) వ్యవస్థాపకులు శిబు సోరెన్ కోడలు సీతా సోరెన్‌కు మద్దతుగా నరేంద్రమోదీ బహిరంగ ర్యాలీలో ప్రసంగించనున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ ఈ నెల 30న దేవ్ రోడ్ లో ఎన్నికల ర్యాలీలలో ప్రసంగించనున్నారు. జూన్ 1న చివరి దశ ఎన్నికల సందర్భంగా

జార్ఖండ్‌లోని సంతాల్ ప్రాంతంలోని గొడ్డా, దుమ్కా , సాహిబ్‌గంజ్ మూడు నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది.

- ఎన్ ఎస్ డి

**WB-MODI**

కాగా పశ్చిమబెంగాల్ లో బరాసత్, జాదవ్‌పూర్, ఉత్తర కోల్‌కతా పార్లమెంటరీ నియోజకవర్గాల పార్టీ అభ్యర్థులకు మద్దతుగా బీజేపీ సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు కోల్‌కతాలో పర్యటిస్తారు. ఈ మధ్యాహ్నం బరాసత్ లోక్‌సభ నియోజకవర్గంలో జరిగే బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. అనంతరం జాదవ్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గంలో మరో బహిరంగ సభలో ప్రసంగిస్తారు. సాయంత్రం కోల్‌కతా ఉత్తర లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థికి మద్దతుగా  నరేంద్రమోదీ రోడ్ షోలో పాల్గొంటారు.

- ఎన్ ఎస్ డి

**UP LAST PHASE CAMPAIGN**

ఉత్తరప్రదేశ్‌లో, 7వ చివరి విడత లోక్‌సభ ఎన్నికలలో రాజకీయ నాయకుల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత యోగి ఆదిత్యనాథ్ ఈరోజు గోరఖ్‌పూర్, మీర్జాపూర్‌లలో ప్రచారం చేయనున్నారు. వారణాసిలోని మోహన్ సరాయ్ ప్రాంతంలో జరిగే రాజకీయ ర్యాలీలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ సంయుక్తంగా పాల్గొంటారు. బన్స్ గావ్ లోక్‌సభ నియోజకవర్గంలో పరివర్తన్ సంకల్ప్ సభలో కూడా ఇరువురూ కలిసి ప్రసంగిస్తారు.

- ఎన్ ఎస్ డి

రాష్ట్రపతి

స్వార్థం లేకుండా చేసే ప్రజా సేవను అంతర్గత ఆధ్యాత్మిక సామాజిక భావనగా భావించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రజల మంచి కోసం చేసే దానం ఆధ్యాత్మిక విలువల్లో అతి ముఖ్యమైన గుణమని అన్నారు. కొత్త ఢిల్లీలో నిన్న భారత్ మండపంలో బ్రహ్మా కుమారీస్

నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వచ్ఛమైన, ఆరోగ్యవంతమైన సమాజం కోసం ఆధ్యాత్మికత అనే జాతీయ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఆధ్యాత్మిక శక్తి నిజమైన శక్తి అని, ఆధ్యాత్మిక విలువలు అన్ని మతాలు ప్రజలను ఒకరితో ఒకరిని కలుపుతుందని రాష్ట్రపతి అన్నారు.

ఎన్.ఎస్.డి.

**PM INTERVIEW**

దేశీయ ప్రతిభను ప్రోత్సహించడం, ఉపాధిని కల్పించడం ఆత్మ నిర్భర్ భారత్ దార్శనికత లక్ష్యమని ప్రధానమంత్రి, సీనియర్ బిజెపి నేత నరేంద్ర మోదీ అన్నారు. ఒక వార్తా సంస్థకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధానమంత్రి మాట్లాడుతూ...ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా దాదాపు 38 లక్షల కోట్ల రూపాయలను తమ ప్రభుత్వం ప్రజలకు బదిలీ చేసిందని నరేంద్రమోదీ అన్నారు. రాష్ట్ర యంత్రాంగాల దర్యాప్తులపై ప్రముఖంగా ప్రస్తావిస్తూ తమ ప్రభుత్వం అవినీతిపై ఉక్కు పాదం మోపుతుందని, అనుమానాల ఆధారంగా కాకుండా సాక్ష్యాల ఆధారంగా చర్యలు తీసుకుంటుందని ప్రధానమంత్రి అన్నారు. తమ ప్రభుత్వం తన ప్రతి నిర్ణయంలో దేశానికి మొదట ప్రాధాన్యత ఇస్తుందని ప్రధానమంత్రి అన్నారు.

ఎన్.ఎస్.డి.

**అగ్ని బాణ్**

ఆంధ్రప్రదేశ్ లోని శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష పరిశోధనా కేంద్రం నుంచి ఈ ఉదయం అగ్ని బాణ్ రాకెట్ ను విజయవంతంగా ప్రయోగించారు. 8 గంటల కౌంట్ డౌన్ తర్వాత ఈ ఉదయం 5 గంటల 48 నిమిషాలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్ళింది. దేశీయంగా రూపొందించిన 3 డి ప్రింటెడ్ ఇంజన్ ను ఈ ప్రయోగంలో ఉపయోగించింది.

-డెస్క్

## Apurva Chandra

COVID-19 మహమ్మారి సమయంలో ప్రపంచానికి సహాయం చేసినందున భారతదేశం “ఒక ప్రపంచం, ఒకే కుటుంబం” అనే స్ఫూర్తిని చాటి చెప్పిందని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి అపూర్వ

చంద్ర అన్నారు. నిన్న స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో జరిగిన ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ కమిటీ A సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రజారోగ్య విధానం మెరుగైన ఫలితాల కోసం సమాచారం, అవగాహన అలాగే నివారణ చర్యలు వంటి వాటిపై దృష్టి సారించడం కీలకమని అపూర్వ చంద్ర అన్నారు.

- ఎన్ ఎస్ డి

**ISRAEL- HAMAS**

గాజా స్ట్రిప్‌లో కాల్పుల విరమణకు గానీ , ఖైదీల మార్పిడికి గానీ సంబంధించిన ఎటువంటి ఒప్పందం కోసం తాము చర్చలలో పాల్గొనబోమని హమాస్ మధ్యవర్తులకు తెలియజేసింది. దక్షిణ గజాన్ నగరం రఫాపై ఆదివారం రాత్రి ఇజ్రాయెల్ చేసిన తాజా దాడికి ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రఫా నగరానికి సమీపంలోని స్థానభ్రంశం చెందిన వారి గుడారాలపై జరిగిన ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో పిల్లలు, మహిళలతో సహా కనీసం 45 మంది పాలస్తీనియన్లు మరణించారని గాజాలోని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. సీనియర్ హమాస్ అధికారి ఒసామా హమ్దాన్ నిన్న బీరుట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మధ్యవర్తులకు సమర్పించిన షరతుల ప్రకారం మాత్రమే ఇజ్రాయెల్ కు బందీలను అప్పగిస్తామని అన్నారు. శాశ్వత కాల్పుల విరమణతో సహా ఒక ఒప్పందం కుదుర్చుకోవడానికి హమాస్ పెట్టిన షరతులు మారలేదని ఆయన స్పష్టం చేశారు.

- ఎన్ ఎస్ డి

## CHHATTISGARH- EXPLOSION IN EXPLOSIVES

ఛత్తీస్‌గఢ్‌లోని బెమెతర జిల్లాలోని పిర్దా గ్రామ సమీపంలోని స్పెషల్ బ్లాస్ట్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో ఈ నెల 25న పేలుడు సంభవించిన పేలుడు ఘటనలో ఎనిమిది మంది కన్పించకుండా పోయారు. సైనిక సాంకేతిక బృందం ఆధ్వర్యంలో ఘటనా స్థలంలో శిథిలాలను తొలగించే పని పూర్తయిందని జిల్లా కలెక్టర్ రణవీర్ శర్మ తెలిపారు. సంఘటన స్థలంలో పేలుడు పదార్థాలు, ప్రాణాంతక రసాయనాలు ఉన్నందున సెంట్రల్ ఆర్డినెన్స్ డిపో- C.O.D, జబల్‌పూర్ బృందం నిన్న జిల్లా యంత్రాంగం అభ్యర్థన మేరకు సంఘటనా స్థలానికి చేరుకుంది. ఆర్మీ బృందం,

ఫ్యాక్టరీ ఆవరణలోని అన్ని పేలుడు పదార్థాల నిల్వ ప్రదేశాలను పరిశీలించిన తర్వాత, శిధిలాలను జాగ్రత్తగా తొలగించడంలో జిల్లా యంత్రాంగానికి సహాయపడింది. శిథిలాల తొలగింపులో ఘటనా స్థలం నుంచి మానవ శరీర అవశేషాలు బయటపడ్డాయి.

\- ఎన్ ఎస్ డి

**REV. FRENCH OPEN TENNIS**

ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్‌లో, ఈరోజు ఫ్రాన్స్ లోని పారిస్‌లో జరిగే పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో భారత మేటి ఆటగాళ్ళు రోహన్ బోపన్న, యుకీ భాంబ్రీ ఆడతారు. బోపన్, ఆస్ట్రేలియన్ క్రీడాకారుడు మాథ్యూ ఎబ్డెన్ జంట ఫిన్‌లాండ్‌కు చెందిన ఎమిల్ రుసువూరి, హంగేరీకి చెందిన మార్టన్ ఫుక్సోవిక్స్ తో ఆడతారు. కాగా, ఫ్రాన్స్ కు చెందిన అన్‌సీడెడ్ క్రీడాకారుడు అల్బానో ఒలివెట్టి, భాంబ్రి జోడీ, ఈరోజు రష్యాకు చెందిన రోమన్ సఫియులిన్, ఆస్ట్రేలియాకు చెందిన జాన్ పీర్స్ జంటతో తలపడనున్నారు. మరోవైపు పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో భారత ఆటగాడు సుమిత్ నాగల్ రష్యాకు చెందిన కరెన్ ఖచనోవ్ చేతిలో 2-6, 0-6, 6-7 తేడాతో ఓడిపోయారు.

\- ఎన్ ఎస్ డి

**రాష్ట్ర అవతరణ**

జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. జూన్ 2 ఉదయం హైదరాబాద్ గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన లో ప్రాణాలు కోల్పోయిన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించిన అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్ల పై నిన్న సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష సమావేశం నిర్వహించారు. పరేడ్ గ్రౌండ్

లో రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరించడంతో పాటు, ప్రజలకు సందేశమిస్తారని తెలిపారు.

- PN

**DOT – SMS**

సంచార్ సాథీ కార్యక్రమం ద్వారా SMS మోసాల నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు హోంమంత్రిత్వ శాఖలోని టెలికమ్యూనికేషన్స్ విభాగం చర్య తీసుకుంది. గత మూడు నెలల్లో 8 SMS హీడర్లను ఉపయోగించి 10 వేలకు పైగా మోసపూరితమైన సందేశాలను పంపినట్టు గుర్తించినట్టు కమ్యూనికేషన్స్ విభాగం తెలిపింది. ఈ 8 SMS హీడర్ల యాజమాన్యాలను బ్లాక్ లిస్ట్ లో పెట్టినట్టు తెలియజేసింది. ఈ సంస్థలకే చెందిన మొత్తం 73 SMS హీడర్లు, వెయ్యి 522 SMS కంటెంట్ టెంప్లేంట్లను కూడా బ్లాక్ లిస్టులో పెట్టారు.

ఎన్.ఎస్.డి.

**సీతారామన్**

నరేంద్రమోది ప్రభుత్వం గత పదేళ్లలో కేంద్ర బడ్జెట్ రూపురేఖలు మార్చివేసిందని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పారదర్శకత, సమర్థత, పరిపాలనా సామర్థ్యం లక్ష్యంతో ప్రభుత్వం జమా ఖర్చులు లెక్కల నుంచి వ్యూహాత్మక, సమానత్వ పంపిణీ కార్యాచరణ వరకు బాధ్యతతో సమూల మార్పులు చేసిందని అన్నారు.

ఎన్.ఎస్.డి.

**ISRAEL- HAMAS**

In Gaza, Hamas has informed the mediators that it will not participate in any negotiation for a ceasefire in the Gaza Strip or a prisoner exchange deal. The decision was made in response to Israel's latest attack on the southernmost Gazan city of Rafah, on Sunday night. According to the health authorities in Gaza, at least 45 Palestinians, including children and women, were killed in the Israeli airstrikes on tents for displaced people near Rafah city.

Senior Hamas official Osama Hamdan, speaking at a press conference in Beirut today, emphasized that Israel would receive the hostages, only according to the conditions

presented by them to the mediators. He further added that Hamas's conditions for reaching a deal, including a permanent ceasefire, remained unchanged.

**Apurva Chandra**

Union Health Secretary Apurva Chandra has said that the India's core values and ethos of "Vasudhaiva Kutumbakam" aligns with the World Health Assembly's (WHA) theme of "All for Health, Health for All". Addressing the Committee A of World Health Assembly at Geneva in Switzerland yesterday, Mr Chandra said that India embodied the spirit of "One World, One family" as it helped the world during the COVID-19 pandemic. He further stated that the traditional public health approach of focusing on community interventions such as information and awareness as well as preventive measures hold the key to better health outcomes.

**UP LAST PHASE CAMPAIGN**

In Uttar Pradesh, political campaigning has intensified for the last and final phase of Lok Sabha elections. Chief minister of Uttar Pradesh and senior BJP leader Yogi Adityanath will campaign in Gorakhpur and Mirzapur today. Congress leader Rahul Gandhi and Samajwadi party chief Akhilesh Yadav will jointly address a political rally in Mohan Sarai area of Varanasi. They will also jointly address a Parivartan Sankalp Sabha in Bansgaon Loksabha constituency.

**<><>SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/0620**

**WB-MODI**

Senior BJP leader and Prime Minister Narendra Modi will arrive tomorrow in Kolkata in support of party's candidates of Barasat, Jadavpur and Uttar Kolkata parliamentary constituencies. He will address a public meeting in Barasat Lok Sabha constituency in the afternoon. Later he will address another public meeting in Jadavpur Lok Sabha constituency. Mr. Modi will participate in a road show in support of party's Kolkata Uttar Lok Sabha constituency in the evening. The road show will start from ShyamBazar Five

Point Crossing and end at the ancestral house of Swami Vivekananda.

**CHHATTISGARH- EXPLOSION IN EXPLOSIVES**

In Chhattisgarh, eight people are missing after the explosion that took place on May 25 in the Special Blast Limited factory located near Pirda village in Bemetara district. District Collector Ranveer Sharma said that the work of removing debris from the incident site has been completed under the supervision of the army's technical team.

On the request of the district administration, a team from Central Ordinance Depot- C.O.D, Jabalpur had reached the spot yesterday in view of the presence of explosives and deadly chemicals at the spot. The army team, after taking stock of all the explosives storage facilities in the factory premises, helped the district administration in carefully removing the debris and also provided necessary advice to prevent any untoward incident. Remains of human organs were found from the spot during debris removal. These remains will be sent for DNA test, which will enable the deceased to be identified. There was an explosion in this factory, manufacturing explosives for industrial use, last Saturday. One person was officially killed in this incident. Meanwhile, six other people have been injured.

**REV. FRENCH OPEN TENNIS**

In French Open Tennis, ace Indian players, Rohan Bopanna and Yuki Bhambri, will start their campaign in the men's doubles first round, **in Paris, France** tomorrow. The second seeded duo of Bopanna and his Australian companion Matthew Ebden will take on Emil Ruusuvuori of Finland and Márton Fucsovics of Hungary. While, the unseeded pair of Bhambri and Albano Olivetti of France will face Roman Safiullin of Russia and John Peers of Australia tomorrow. Meanwhile, in men's singles first round, India's Sumit Nagal faced a defeat against Karen Khachanov of Russia in staright sets, 2-6, 0-6, 6-7, **today**.

**REV. PM - JHARKHAND (FOR MORNING)**

Prime Minister and Senior BJP leader Narendra Modi will address an election meeting

today at the Dumka Airport Ground in Jharkhand. The meeting is a part of the Vijay Sankalp Yatra. Mr. Modi will address public rally in favour of Sita Soren, who is contesting elections from Dumka parliamentary seat. She is the daughter-in-law of Jharkhand Mukti Morcha (JMM) chief Shibu Soren. BJP President JP Nadda will address three election meetings tomorrow in Deoghar, while Senior Congress leader Rahul Gandhi will address election rallies **on May 30.** Polling will be held in three constituencies Godda, Dumka and Sahibganj of Santhal region of Jharkhand during the final phase of elections on June 1. JMM won their lone Sahibganj seat in 2019 lok sabha elections.

**PRESIDENT:** President Droupadi Murmu today said that working with the spirit of public welfare while rising above selfishness, is a social expression of inner spirituality. She said, doing charity for the public good is one of the most important spiritual values. President Murmu was addressing the gathering at the National Launch of Spiritual Empowerment for a Clean and Healthy Society at a function organised at Bharat Mandapam in New Delhi by Brahma Kumaris. The President said that holistic well-being is possible only on the basis of a healthy mentality. President Murmu said that spiritual empowerment is real empowerment and spiritual values connect people of all religions to each other.

**PM:** Prime Minister Narendra Modi today paid homage to former Prime Minister Pandit Jawaharlal Nehru on his death anniversary. In a social media post, Modi paid tributes to Nehru. Congress president Mallikarjun Kharge, senior party leader Sonia Gandhi along with others paid tributes to Nehru on his 60th death anniversary at his memorial at Shanti Van in Delhi..

**SITHARAMAN:** Union Finance Minister Nirmala Sitharaman said today that over the last decade, the Narendra Modi government has reshaped the Union budget from a mere record of expenditures to a strategic blueprint for equitable

distribution with a vision of transparency, efficiency and effectiveness in governance. Sitharaman said in a detailed post on X said this is starkly contrasts the @INCIndia-led UPA government's repetitive practice of hiding the deficits through off-budget borrowings and issuance of 'Oil Bonds', which somewhat covertly shifted the fiscal burden to future generations.

**PM-INTERVIEW:** Prime Minister and senior BJP leader Narendra Modi said that under the Atmanirbhar Bharat vision, the aim is to promote indigenous talent and increase employability. In an interview to a news agency, Mr. Modi said, over 38 lakh crore rupees have been transferred to people through the Direct Benefit Transfer. Highlighting on the investigations by state machineries, He said that aim of the government is based on ‘zero tolerance’ and ensure evidence based action and not on perception. The Prime Minister emphasized that 'nation first' is at the centre of government's every decision. ---NSD/8